# వ్యవసాయ విధానం

1. 1993 జాతీయ విధాన తీర్మానం ముఖ్య ఉద్దేశం?

**జ:వ్యవసాయ రంగంలో సర్వతోముఖాభివృద్ధి సాధించడం**

2. 2009-10లో స్థూల దేశీయోత్పత్తిలో చేపల వేట (fishing) వాటా?

**జ:0.8 శాతం**

3. 2010-11లో గ్రేడ్ A వరి మద్దతు ధర రూపాయల్లో?

**జ:1030**

4. 11వ ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాల్లో వ్యవసాయ రంగ వృద్ధి సగటు?

**జ:2.03 శాతం**

5. హరిత విప్లవం అనే పదాన్ని మొదట ఉపయోగించినవారు?

**జ:విలియం ఎస్.గాండ్**

6. మద్దతు ధరలను రూపొందించే సంస్థ?

**జ:వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్**

7. Decentralised Procurement Sch eme ను ప్రారంభించిన సంవత్సరం?

**జ:1997**

8. ఆహార ధాన్యాలను అధికంగా పండించే రాష్ట్రం?

**జ:ఉత్తర ప్రదేశ్**

9. బియ్యం ఉత్పత్తి ఏ రాష్ట్రంలో అధికం?

**జ:పశ్చిమ బెంగాల్**

10. పప్పుధాన్యాల ఉత్పత్తి ఏ రాష్ట్రంలో ఎక్కువ?

**జ:మధ్యప్రదేశ్**

11. 2004లో స్వామినాథన్ అధ్యక్షతన ఏర్పాటైన కమిషన్?

**జ:జాతీయ రైతుల కమిషన్**

12. జాతీయ ఉద్యానవన మిషన్ ప్రారంభించిన సంవత్సరం?

**జ:2005-06**

13. 11 వ ప్రణాళికలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకానికి కేటాయించిన మొత్తం?

**జ:₹ 25000 కోట్లు**

14. నూతన వ్యవసాయ విధానం 2000 ను ఏ విధంగా వర్ణించవచ్చు?

**జ:రెయిన్‌బో విప్లవం**

15. హరిత విప్లవాన్ని ప్రారంభించిన మొదటి దేశం?

**జ:మెక్సికో**

16. బ్లాక్ రివల్యూషన్ దేనికి ఉద్దేశించింది?

**జ:క్రూడాయిల్ ఉత్పత్తిని పెంచడానికి**

17. నూనె గింజల ఉత్పత్తి ఏ రాష్ట్రంలో ఎక్కువ?

**జ:మధ్యప్రదేశ్**

18. 11వ ప్రణాళికలో వ్యవసాయ రంగ వృద్ధి లక్ష్యం?

**జ:4 శాతం**

19. 2009-10లో దేశంలో తలసరి పాల లభ్యత రోజుకు?

**జ:263 గ్రాములు**

20. ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రధాన కేంద్రం?

**జ:న్యూఢిల్లీ**

21. శ్రీలంకలో అభివృద్ధిచేసిన వరి విత్తనం?

**జ:** $H_4$

22. నేషనల్ మిషన్ ఆన్ మైక్రో ఇరిగేషన్ ప్రారంభించిన సంవత్సరం?

**జ:జూన్ 2010**

23. సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం?

**జ:1960-61**

24. టీ, కాఫీ, రబ్బర్, పొగాకుకు సంబంధించి ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన సంవత్సరం?

**జ:2003 ఏప్రిల్**

25. మసూరి వరి విత్తనాన్ని ఏ దేశంలో అభివృద్ధి చేశారు? **జ:మలేషియా**

26. మెరైన్ ఫిషింగ్ విధానం ప్రకటించిన సంవత్సరం?

**జ:**2004

27. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ ఎక్కడ ఉంది?

**జ:మనీలా**

28. 2009-10లో సంస్థాపరమైన పరపతిలో సహకార సంఘాల వాటా?

**జ:17శాతం**

29. హరిత విప్లవం వల్ల ఏ వాణిజ్య పంట ఉత్పత్తిలో పెరుగుదల కన్పించింది?

**జ:వేరుశనగ**

30. రైతుల కోసం జాతీయ విధానం ప్రకటించిన సంవత్సరం?

**జ:2007**

31. కమాండ్ ఏరియా అభివృద్ధి పథకాన్ని ఏ కార్యక్రమంగా పేరు మార్చారు?

**జ:కమాండ్ ఏరియా అభివృద్ధి, నీటి యాజమాన్య కార్యక్రమం**

SAKSHI

32. Agriculture Debt Waiver and Debt Relief Scheme ప్రవేశ పెట్టిన సంవత్సరం?

**జ:2008**

33. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 2008– 09లో మొత్తం పెట్టుబడిలో ప్రైవేటు రంగ వాటా?

**జ:82.4 శాతం**

34. హరిత విప్లవం వల్ల లబ్ధి పొందిన రాష్ట్రాలు?

**జ:పంజాబ్, హర్యానా**

35. Tribal Co-operative Marketing Development Federation of India Limited ఏర్పాటు చేసిన సంవత్సరం?

**జ:1987 ఆగస్ట్**

36. 2009–10లో దేశంలో పాల ఉత్పత్తి?

**జ:112.5 మిలియన్ టన్నులు**

37. 2010–11లో స్థిర ధరల వద్ద స్థూల దేశాయోత్పత్తిలో వ్యవసాయం, అనుబంధ రంగాల వాటా?

**జ:14.2 శాతం**

38. జాతీయ ఆహార భద్రతా మిషన్ ఎన్ని జిల్లాల్లో అమలులో ఉంది?

**జ:476**

39. కాఫీ ఉత్పత్తి అధికంగా ఉన్న దేశం?

**జ:బ్రెజిల్**

40. వర్ష బీమా పథకాన్ని ప్రయోగాత్మకంగా మొదట ఏ రాష్ట్రంలో అమలు చేశారు?

**జ:కర్ణాటక**

41. కేంద్ర గిడ్డంగుల సంస్థను ఏర్పాటు చేసిన సంవత్సరం?

**జ:1957**

42. బొప్పాయి ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానం?

**జ:మొదటి స్థానం**

43. అప్లైడ్ న్యూట్రిషన్ పథకాన్ని ప్రారంభించిన సంవత్సరం?

**జ:1963**

44. వ్యవసాయ పరపతి సౌకర్యాలను సమీక్షించి తగిన మార్పులు, సిఫారసులు చేయడానికి ఏర్పాటైన కమిటీ?

**జ:రాధాకృష్ణన్**

45. కేంద్ర వరి పరిశోధనా కేంద్రం ఎక్కడ ఉంది? **జ: కటక్**

46. ప్రపంచంలో అత్యధికంగా వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్న దేశం?

**జ:అమెరికా**

47. పొగాకు ఉత్పత్తిలో మొదటి స్థానం?

**జ:చైనా**

48. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి, ఉత్పాదకత భారత్‌లో తక్కువగా ఉండడానికి కారణం?

**జ:కమతాల పరిమాణం చిన్నవిగా ఉండటం**

49. సాంద్ర వ్యవసాయ ప్రాంతాల పథకం ప్రారంభించిన సంవత్సరం?

**జ:1965**

50. సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకాన్ని ఏ సంఘం సిఫారసులతో ప్రవేశపెట్టారు?

**జ:ఫోర్డు ఫౌండేషన్**

51. జాతీయ విత్తన సంస్థను ఏర్పాటు చేసిన సంవత్సరం? **జ: 1963**

52. చిన్న రైతుల్లో చాలామంది సాంఘిక హోదాను హరిత విప్లవం కౌలుదారుల స్థితికి దిగజార్చిందని అభిప్రాయపడినవారు?

**జ:వి.కె.ఆర్.వి.రావు.**

53. సహకార వ్యవస్థలో రైతులకు దీర్ఘకాలిక పరపతినిచ్చేవి?

**జ:భూమి అభివృద్ధి బ్యాంకులు**

54. 2009-10లో తేయాకు ఉత్పత్తి?

**జ:991.18 మిలియన్ కిలోలు**

55. అధిక దిగుబడి నిచ్చే విత్తనాలు, ఎరువుల వాడకం, గొట్టపు బావులు తవ్వడం మొదలైన చర్యలు ఉపాధిని పెంపొందిస్తాయని అభిప్రాయపడినవారు?

**జ:వి.కె. ఆర్.వి.రావు.**

56. వివిధ ప్రాంతాల మధ్య, రైతుల మధ్య సంతులన సమత గల వృద్ధి జరగాలని ఏ విధాన లక్ష్యం?

**జ:జాతీయ వ్యవసాయ విధానం**

57. సహకార ఉద్యమం పరపతేతర ప్రయోజనాలకు విస్తరించిన సంవత్సరం?

**జ:1912**

58. జాతీయ బ్యాంకులు 'ఏరియా అప్రోచ్' అనుసరించాలని సూచించిన అధ్యయన బృందానికి అధ్యక్షుడు?

**జ:డి.ఆర్ గాడ్గిల్**

59. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ప్రారంభించిన సంవత్సరం?

**జ:1975 అక్టోబర్ 2**

60. గ్రామీణ బ్యాంకుల వ్యాపారంపై ఉన్న అనేక రకాల పరిమితుల వల్ల అవి ఎక్కువ ఆదాయం సంపాదించుకోలేకపోతున్నాయని అభిప్రాయపడిన కమిటి?

**జ:నరసింహం కమిటీ 1991**

61. గ్రామీణ బ్యాంకులను వాటిని ప్రతిపాదించిన వాణిజ్య బ్యాంకులతో విలీనం చేయాలని సూచించినది?

**జ:ఎ.ఎం ఖుస్రో**

62. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను పునర్వ్యవస్థీకరించడానికి ఏర్పాటైన కమిటీకి అధ్యక్షులు?

**జ:ఎం.సి. భండారీ**

63. జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకులను ఏర్పాటు చేసిన సంవత్సరం? **జ: 1982**

64. గ్రామీణ అవస్థాపన అభివృద్ధి నిధి ఏర్పాటు చేసిన సంవత్సరం?

**జ:1995-96**

65. పత్తి విక్రయ సహకార సంఘాలు ఏ రాష్ట్రాల్లో పురోగతిని సాధించాయి?

**జ:మహారాష్ట్ర, గుజరాత్**

66. చెరుకు మార్కెటింగ్ సహకార సంఘాల ప్రగతి ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు?

**జ:ఉత్తరప్రదేశ్, బీహార్**

67. జాతీయ స్థాయిలో సహకార వ్యవసాయ మార్కెటింగ్‌లో శిఖరం లాంటి సంస్థ?

**జ:భారత జాతీయ వ్యవసాయ సహకార మార్కెటింగ్ సమాఖ్య**

68. జాతీయ సహకార అభివృద్ధి సంస్థను ఏ చట్టం ద్వారా ఏర్పాటు చేశారు?

**జ:పార్లమెంటు చట్టం**

69. ఆహార ధాన్యాల విచారణ సంఘం 1957 అధ్యక్షులు?

**జ:అశోక్ మెహతా**

70. 1964 ఆగస్ట్ 1 న ఆహార ధాన్యాల సంఘం ఎవరి అధ్యక్షతన ఏర్పాటైంది?

**జ:ఎల్.కె. ఝూ**

71. కనీస మద్దతు ధరలను ప్రభుత్వం నిర్ణయించాలని సిఫారసు చేసినవారు?

**జ:ఫోర్డ్ ఫౌండేషన్ బృందం- 1959**

72. పునర్ నిర్మిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టిన సంవత్సరం?

**జ:1992, జనవరి**

73. లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థను ఎప్పుడు ప్రవేశపెట్టారు?

**జ:1996 డిసెంబర్**

SAKSHI

## 2008 గ్రూప్-2 లో అడిగిన ప్రశ్నలు

1. భారతదేశంలో హరిత విప్లవం బాగా దేనితో విజయవంతమైంది?

**జ:గోధుమలు, వరి**

2. ఉపాంత వ్యవసాయ భూ పరిమితి?

**జ:ఒక హెక్టారు లోపు ఉన్న కమతం**

3. భారత ఆర్థిక వ్యవస్థ ఆర్థికాభివృద్ధి సూచిక తెలపండి?

**జ:ఆర్థిక వ్యవస్థలో వ్యవస్థా పూర్వక మార్పులు, వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగానికి నిర్మాణాత్మక మార్పు**